తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
08 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# దొంగతనాల నివారణకు ప్రత్యేక బృందాలు

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్గొండటౌన్, ఏప్రిల్ 07(జనంసాక్షి) జిల్లాలో దొంగతనాల నివారణ కొరకు పోలీస్ యంత్రాంగం ప్రత్యేక బృందాలను ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని, జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో పాఠశాలలకు సెలవులు ఉంటుండటంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు దొంగతనాలు జరగకుండా పలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మీ ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకోవడం చాలా ముఖ్యమని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. %జీ=మీ% (జైల్ రీలిజింగ్ మానిటరీ సిస్టమ్) ద్వారా జైలు నుండి విడుదల అయిన నిందితుల కదలికల పై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.దొంగతనాల నియంత్రణ జిల్లా ప్రజలు ఈ దిగువ నిబ%శీ%ధనలు తూ.చ తప్పక పాటించవలెను.మీ విలువైన వస్తువులు బంగారం మరియు నగదు బ్యాంక్ లాకర్ లో బద్రపరచండి.మీ యొక్క ఇంటి డోర్ కి సెంట్రల్ లాకింగ్ వాడండి.సుదూర ప్రాంతాలకు వెళ్లే పట్టణ మరియు గ్రామంలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలియజేస్తే అక్కడ పోలీస్ వారు నిఘా ఏర్పాటు చేయవచ్చు. మీ యొక్క ఇంటికి,షాపులు, కాలనీలు,పరిసరాలు,షాపింగ్ మాల్స్ హై క్యాలిటి కెమెరాలు మరియు రాత్రి వేళల్లో కనిపించే విధంగా (నైట్ విజన్) కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. పనిచేయని సి.సి.టి.వి కెమెరాలను పునరుద్ధించుకోవాలి.వాటికి సుమారు ఒక నెల పాటు రికార్డ్ ఉండే అయ్యే విధంగా డివిఆర్ లు ఏర్పాటు చేసుకోవాలి.మీకు ఎవరిపైన అనుమానం ఉన్న,అపరిచిత వ్యక్తులు సమాచారం తెలిసిన సంబంధిత పోలీస్ వారికి వెంటనే తెలియచేయాలి. నేరస్థులు దొంగతనం చేయుటకు ఉపయోగించే వస్తువులు అనగా ఇనుప రాడ్లు,స్క్రూ డ్రైవర్ లాంటి ఇతర పరికరాలను దొంగలకు కనపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మీ యొక్క నివాస స్థలాలు కాలనీలకు దూరంగా ఉన్నట్లయితే తప్పని సరిగా సీసీటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి మరియు పగలు వేళలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలి.

మీ ఇంటి నుండి ఎక్కువ రోజులు దూరంగా ఉండాల్సి వస్తే మి ఇంటి సమాచారాన్ని ఇరుగు పొరుగు వారి నుండి తెలుసుకోవాలి. మీ ఇంటి వద్ద వృద్ధులు,మహిళలు,పిల్లల ఉన్న సమయంలో అపరిచితులు వచ్చి చెప్పే సమాచారం నమ్మకండి. మీ కాలనీల వాసులు గస్తీ తిరగడానికి కనీసం 25-40 సంవత్సరాల లోపు తెలివైన, నమ్మకమైన వ్యక్తులను మాత్రమే సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలి.ఎప్పటికప్పుడు పోలీస్ వారికి అనుమానితుల మీద మరియు దొంగతనాలపై సమాచారం అందించి పోలీస్ వారికి సహకరించండి.మీ సమీప పోలీస్ స్టేషన్ల యొక్క సేవలను మరియు డయల్ 100 ను సద్వినియోగం చేసుకొని దొంగతనాలు నివారణకు సహకరించగలరు.



# ముస్లిం సోదరులకు నామ ఇఫ్తార్ విందు

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

ఖమ్మం, ఏప్రిల్ 07 :
ఖమ్మం ఖిల్లా లోపల ఉన్న మసీదులో ఆదివారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఖమ్మం బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, ఇఫ్తార్ విందు ఇచ్చారు.రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నేతలను కలిసి ఎన్నికల్లో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్, కార్పొరేటర్ షౌకత్ అలీ , ఎం.డి కుమార్, శీలంశెట్టి వీరభద్రం ,ఎస్.కె మక్బూల్, డివిజన్ మైనార్టీ నాయకులతో పాటు పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, నామ సేవా సమితి నాయకులు తాళ్లూరి హరీష్,సరిపూడి సతీష్, గోపి, రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది సందర్భంగా ఎమ్మెల్యే కు మట్టి కుండను బహుకరించిన కుమ్మర్లు..

యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం ఏప్రిల్ 07 (జనం సాక్షి): యుగానికి నాంది తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల కుమ్మర్ల సంఘం కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు కుమ్మర్ల కుల వృత్తి పాత్రలు ఉగాది పచ్చడి మట్టి కుండ,కూజా,వాటర్ బాటిల్ ను బహుకరించారు.కుమ్మర్లకు ఉన్న ఫెడరేషన్ ను,కార్పొరేషన్ గా మార్చాలని,కుమ్మర్ల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరుకుంటూ ఆదివారం కుమ్మర్ల కులసంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య మాట్లాడుతూ కుమారుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు. మండల కేంద్రంలో కుల సంఘానికి స్థలం కేటాయించి,భవనం నిర్మించాలని,ప్రతి గ్రాంలో కుండలు కాల్చుకోడానికి ఆధునిక ఆములు సమకూర్చలని,అన్ని విధాలుగా కుమ్మర కులాన్ని ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని కులాలకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని,కుమ్మర్లకు తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జీవిలికపల్లి శ్రీనివాస్, దేవరుప్పుల బాలయ్య,జీవిలికపల్లి ఆంజనేయులు, నాగాయపల్లి శివరాములు, జాగిల్లపురం సత్యనారాయణ, సత్య, కరుణాకర్, దేవరుప్పుల మల్లేష్, కొలనుపాక కొండల్,ఇంద్రపాల కృష్ణ,బాల్ రాజ్, తీగుళ్ల బాలక్రిష్ణ, జీవిలికపల్లి రాజు,మహేష్, రాములు,కనకయ్య, నర్సింహులు, దశరథ, బాలయ్య,రామచంద్రయ్య ఆయా గ్రామాల కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నగదు పట్టివేత..



చింతపల్లి ఏప్రిల్ 07(జనం సాక్షి) చింతపల్లి మండలం గోడుకొండ్ల రిజర్వాయర్ దగ్గర ఎస్సై బి. యాదయ్య వారి సిబ్బంది ఎస్ఎస్ టి. టీం తోఆదివారం వాహనాలు తనిఖీ చేయుచుండగాలోక్ సభ ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా డబ్బు తరలిస్తున్న మారపోగు సుబ్బారావు దగ్గర నుండి 70 వేల రూపాయలను స్వాధీనం చేసుకొని అక్కడే పంచనామా నిర్వహించి ఆ డబ్బులను డిటిఓ నల్గొండకు సేఫ్ కస్టడీలో పంపించినట్లు ఎస్సై తెలిపారు...

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ , తెస్సా ఆధ్వర్యంలో కవిసమ్మేళనం

## స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వి టి,తెస్సా అధ్యక్షులు పర్చా వాసు దేవరావు



దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 7
క్రోధీ నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ మరియు తెలంగాణ సాహిత్య సాంస్కృతిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ఈ నెల 9వ తేదీనా ఉదయం 10 గంటలకు డివిజన్ స్థాయిలో కవి సమ్మేళనం నిర్వహణ ఉంటుందని స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వి టి ,తెస్సా అధ్యక్షులు పర్చా వాసు దేవరావు తెలిపారు.కావున డివిజన్లోని కవులు అధిక సంఖ్యలో పాల్గొని తమ కవితలను వినిపించి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా నిర్వాహకులు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

# మహిళా న్యాయవాది ప్రదీప్తి కి సన్మానం



నేరేడుచర్ల (జనంసాక్షి) :
నేరేడుచర్ల పట్టణానికి చెందిన ప్రముఖ మహిళా న్యాయవాది సుంకర ప్రదీప్తి ని కాకతీయ కమ్మ సంఘం ఆదివారం ఘనంగా సన్మానించింది. ప్రదీప్తి ఇటీవల హుజూర్ నగర్ న్యాయవాదుల సంఘం సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని న్యాయవాది ప్రదీప్తి , క్రాంతి కుమార్ దంపతులను పట్టు శాలువాలలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమ్మ సంఘం ప్రతినిధులు రావులపల్లి ప్రసాద్, నిమ్మగడ్డ సుబ్బారావు,యారవ సురేష్, అల్లు నాగభూషణం, చెరుకూరి తిరుపతమ్మ, నిమ్మగడ్డ అన్నపూర్ణ , వేమూరి నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఏ.సీ నీ ఢీ కొట్టిన లారీ - ఒకరు మృతి



చిలుకూరు,మార్చి 07(జనంసాక్షి): చిలుకూరు మండలంలోని కవిత కాలేజీ దగ్గర ఆదివారం కోదాడ నుండి వెళ్తున్న ఏ.పీ 07TN3456 గల టాటా ఏసీ ని హుజూర్నగర్ నుంచి వస్తున్న ఏపీ 39 TT 1373 గల లారీ ఢీకొట్టడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే పల్నాడు జిల్లా జాన్ పాడు కి చెందిన ఆదినారాయణగా అతనిని గుర్తించారు. పని నిమిత్తం ఖమ్మం పోయి వస్తుండగా మార్గం మధ్యలో కవితా కాలేజ్ దగ్గర హుజూర్ నగర్ నుంచి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాం

మేళ్లచెరువు (జనం సాక్షి న్యూస్)
కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మై హెూం సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్లచెరువు సంస్థ వేపల మాధవరము గ్రామము లో సంకల్ప హాస్పిటల్స్ ఖమ్మం వారి సౌజన్యము తో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సంస్థ ప్రెసిడెంట్ మరియు యూనిట్ హెడ్ యన్.శ్రీనివాసరావు ప్రారంబించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మై హెూం సిమెంట్స్ ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్ కార్యక్రమాల క్రింద ప్రతీ ఏటా పరిసర గ్రామాల యందు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఈ వైద్య శిబిరం నందు అధిక రక్తపోటు, మధుమేహం ,గుండె మరియు స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చిన్న పిల్లలకు వచ్చే వ్యాధుల కు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను గ్రామస్తులు వినియోగించుకోవాలని ఆయన అన్నారు.పరిసర గ్రామాల అభివృద్ధికి సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరము నందు సుమారు 522 మంది స్థానిక ప్రజలకు ఉచితంగా పరీక్ష చేసి మందులు అందజేసినట్లు అయన తెలిపారు.వైద్య బృందం డాక్టర్ చైతన్య యం.డి (న్యూరో ),డాక్టర్ ప్రియంకా వర్మ, డాక్టర్ కీర్తి (జనరల్ మెడిసిన్) పాల్గొన్నట్టు అలాగే సంస్థ వైద్య అధికారి డాక్టర్ సాయి కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ సునీతా బాలరాజు, ఎంపీటీసీ కొండల్ రావు, జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వర రావుసంస్థ అడ్వైజర్ జగన్నాథ రావు, రత్నం, ఏజియం శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ శ్రీను, పి & ఏ నాయుడు పాల్గొన్నారు.



## ఘనంగా పదవి విరమణ మహోత్సవం

బూర్గంపహాడ్ ఏప్రిల్ 07 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల సత్యనారాయణ పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సత్యనారాయణ యొక్క పదవి కాలాన్ని గుర్తు చేసి ఆయన సేవలను కొనిఆడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టి ఎస్ యు టి ఎఫ్ మండల కమిటీ తరపున శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం, సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రమేష్, మహిళా కార్యదర్శులు బి మంగ వేణి, బి అనిత, గౌరవ అధ్యక్షులు పి విజయబాబు, మోహన్ కుమార్, శ్రీదేవి, విరిజ తదితరులు పాల్గొన్నారు.

### పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా

## ఆత్మీయ సమ్మేళనం..

### పేద పద్మశాలి కుటుంబం కు ఆర్థిక సహాయం

**ఖమ్మంటౌన్,ఎప్రిల్7(జనంసాక్షి):** జ్యోతి ప్రజ్వలన చేసి మార్కండేయునికి, కొండ లక్ష్మమ బాపూజీ చిత్ర పఠానికి పూలమాల వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సమావేశంలో సంఘ ప్రముఖులు పాల్గొని సంఘం ఎదుగుదల, సంఘం కి కావలసిన వనరులు సేవ కార్యక్రమాలు గురించి వివరించారు. ఈసందర్భంగా వేలిగేటి చంద్ర మోహన్ మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం సంఘం ఏర్పాటు చేసినము,మన సంఘం లో సొసైటీ లు ఏర్పాటు చేశాము. వారికి కావలసిన వనరులు ఇప్పించాము, మూడి సరుకు కొని వ్యాపారం చేసుకునేవా రన్నారు. మద్దులపల్లి లో చేనేత కార్మికు లకు ఇళ్ల స్థలాలు ఇప్పించము. అప్పట్లో మన సంఘం కి 750 గజాల స్థలంలో మిని ఫంక్షన్ హాల్ కట్టించము.ఇలా సంఘ ప్రజలకి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాము. కానీ ఇప్పుడు వచ్చిన సంఘం నాయకులు సంఘం ను రాజకీయాలకు వేదికగా మార్చారు.అలా మన కులన్ని రాజకీయం కోసం వాడుకుం టు న్నారు. కా బ్బట్టి ఇప్పటికైనా మనం కళ్లు తెరవాలి, మళ్ళీ కొత్త కమిటీలు వేసుకొని మాన సంఘం ని అభివృద్ధి చేయాలని వారు కోరారు.అనంతరం నూతనజిల్లా కమిటీ ని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు గా వెలిగేటి చంద్ర మోహన్ అధ్యక్షులుగా జెల్ల లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శిగా జెల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు, అనషి రాధాకృష్ణ, గోవర్ధన్, సహాయ కార్య దర్శులు, కోశాధికారి గజేంద్రుల నాగేశ్వ రావు మహిళా విభాగం ఉదారి పద్మ, జింజిరాల వియశాంతి, యువజన సంఘ సభ్యులు ఎన్నుకొన్నారు,ఈ సందర్భంగా 34వ డివిజన్ కి చెందిన పేద పద్మశాలి కుటుంబం సామల లక్ష్మి బిక్షం దంపతు లకు వైద్య ఖర్చుల నిమిత్తం 13000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్ర్యమంలో ప్రముఖ శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు, రుద్ర భిక్షం, రుద్ర ప్రదీప్, గజేంద్రుల నాగేశ్వరావు, ఉదరు ఫణి తేజ, పిల్లలమర్రి వెంకట్, రాష్ట్ర నాయకులు గుంటి నగేష్, కిరణ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు

## చిత్తు కావద్దు

### జూనియర్ సివిల్ జడ్జి టీ.కార్తీక్ రెడ్డి..

మధిర ఆర్.ని, ఏప్రిల్ 7. (జనంసాక్షి)
ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు ఈ సూత్రాన్ని పాటించాలని మధిర కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జ్ టి.కార్తీక్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని మధిర పట్టణంలో పల్లె దవాఖాన ఆవరణంలో మండల న్యాయ చైతన్య సేవాధికార సంస్థ మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసిన జూనియర్ సివిల్ జడ్జ టీ కార్తిక్ రెడ్డి మాట్లాడుతు ఆరోగ్యమే మహాభాగ్యము అని దాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని,ముఖ్యంగా యువత గంజాయి,మత్తు పదార్థాలకి అలవాటు పడి బానిసలు అయి విలువైన ఆరోగ్యాన్ని,జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు.బాలికలు మంచిగా కష్టపడి చదువుకుంటే ఉద్యోగం సంపాదించి వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడతారు అన్నారు.డాక్టర్లు పృథ్వీ,వెంకట్ లాల్,జాహ్నవి లు మాట్లాడుతు ఎన్నో రకాల వ్యాధులు వ్యాప్తి చెంది అనేక రోగాలతో ఆరోగ్యం పాడు అవుతుంది అని తగిన జాగ్రతలు తీసుకుని ఆరోగ్యాన్నీ కాపాడుకోవాలి అన్నారు.సంపూర్ణ ఆరోగ్య సేవల్లో భాగంగా గత 30 సంవత్సరాల నుండి అనేక సార్లు అవార్డులు తీసుకుంటూ కరోనా కాలంలో శక్తీ వంచన లేకుండా తనదైన శైలిలో అనేక సేవలు అందించిన సీనియర్ ఏ.యన్.యం ఫెసిలిట్ వంగూరి విజయకుమారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ,రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ కోట వెంకట్,





కన్నెపోగు వెంకటేశ్వర్లు, సిడిపిఓ శారద, శాంతి,పి.యల్.వి లు సుజాత, యశోద,ఆశాలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

ఖమ్మం టౌన్,ఎప్రిల్7(జనంసాక్షి)
నడక సాధకుల మానవతా హృదయం మరపురానిదని వాకర్స్ ఇంటర్నేషనల్ 303 వరంగల్ జిల్లా గవర్నర్ ఎల్లా గౌడ్, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాకం శ్యామ్ బాబులు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకుని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తలసేమియా వ్యాధి గల చిన్నారుల కోసం 50 మంది నడక సాధకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాకర్స్ ఇంటర్నేషనల్ 303 వరంగల్ జిల్లా గవర్నర్ ఎల్లా గౌడ్ మాట్లాడుతూ... ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకుల మానవతా హృదయం మరపురానిదని, వారు చేస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు.20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కిస్తేనే మరో 20 రోజులపాటు జీవించే నిరుపేద తలసేమియా చిన్నారులకోసం, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సంకల్ప ఫౌండేషన్ కు వయసుతో సంభంధం లేకుండా 50 మంది నడక సాధకులు రక్తదానం గావించారు. ఈ సందర్భంగా సీనియర్ వాకర్ డాక్టర్ సీతయ్య రక్తదానం పట్ల అవగాహన కలిగించారు. అనంతరం అధిక సంఖ్యలో పురుషులు, స్రీలు, యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, కొండమీద వెంకట్, సంకల్ప సభ్యులు అనిత, రవిలతో పాటుగా వాకర్స్ డిప్యూటీ గవర్నర్లు దామోదర్ రెడ్డి, పూర్ణచ్చందర్, కుమారస్వామి, భారతి, రామనాథం, శైలంద్ర, విజయ్ కుమార్, నర్సింహారావు, రవి, వెంకట్ బాబు, మాధవి, పద్మ, రాణి, హేమలత, మంగ, రమ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..




నేరేడుచర్ల(జనంసాక్షి)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003బి 04 బ్యాచ్ 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. రెండు దశాబ్దాల అనంతరం ఆత్మీయ స్నేహితులను పాఠశాల యందు కలిసి నాటి జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు.ఆనాటి గురువుల్ని ఆప్యాయ పూర్వకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఆనాటి ప్రధానోపాధ్యాయులుగా పోరెడ్డి శ్రీరామ రెడ్డి,కొప్పుల రంగారెడ్డి,ఉపాధ్యాయులు పిన్నెపురెడ్డి చంద్రారెడ్డి,ఏం.సువర్ణ,చిన్నప్ప ఎం శ్రీనివాస్,దశరథ్,సుందర్ రావు లను, మరియు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధు లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో 2003-2004 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డి కి ఉగాది పురస్కారం




చండూరు, ఏప్రిల్ 7,(జనం సాక్షి)

చండూర్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డికి ఉగాది పురస్కారం లభించింది. ఆదివారం రెడ్డిగర్జన సామాజిక సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బషీర్ బాగ్ లోని ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి తో పాటు రచనా రంగంలో చేస్తున్న కృషి గాను ఈ ఉగాది పురస్కారం లభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకెనపల్లి సుధీర్ రెడ్డి, నావల్గ సత్యనారాయణ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే రంగారెడ్డి, సంతోష్ రెడ్డి, సుమతి, శ్రీలక్ష్మి, వసంత రెడ్డి, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, గర్జన పత్రిక ఎడిటర్ పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత లక్ష పారాయణ సంపూర్ణత హోమం



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

జిల్లా కేంద్రంలోని శ్రీభగవద్గీత మందిరంలో శ్రీవాసవి మాత సేవాసమితి అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాతా లక్ష పారాయణ సంపూర్ణ హోమంతో పాటు శ్రీసంతోషిమాత కోటి జపం సంపూర్ణ హోమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగావేద పండితులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ, శివజగన్నాథ శర్మలు శ్రీవాసవి మాత ఉత్సవ విగ్రహంకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.గణపతి పూజతో పాటు సామూహిక లలిత, వాసవి మాత పారాయణాలు నిర్వహించారు.ఈగ దయాకర్ గుప్త, విజయలక్ష్మి దంపతుల 50వ పెళ్లిరోజు సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.మిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.బంధువులు గజమాలతో సన్మానించారు.తదుపరి భక్తులకు యజ్ఞ ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్ దంపతులు, శ్రీభగవద్గీత మందిరం నిర్వహకులు మొరిశెట్టి రామ్మూర్తి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష,కార్యదర్శులు మాశెట్టి అనంత రాములు, బండారు రాజా, వాసవి భవన్ అధ్యక్షులు తోట శ్యాంప్రసాద్, సంతోషిమాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశ గుప్తా, మురళీధర్, వాసవి దేవాలయం ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభజిల్లా అధ్యక్ష కార్యదర్శులు మిరియాల శివకుమార్, బొల్లం సురేష్, లయన్స్ కంటి హాస్పిటల్ అధ్యక్షులు ఉప్పల సంపత్ కుమార్, గోపారపు రాజు, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, ఆర్యవైశ్య ప్రముఖులు గుండా ఉపేందర్,గుండా శ్రీధర్, కలకోట లక్ష్మయ్య, దేవరశెట్టి సత్యనారాయణ,రాచకొండ శ్రీనివాస్, తాళ్లపల్లి రామయ్య, పబ్బా ప్రకాష్ రావు, సింగిరికొండ రవీందర్,బండారు సత్యనారాయణ,పోతుగంటి వెంకటేశ్వర్లు, బెలిదే అంజయ్య, మంచాల రంగయ్య,గుండా ప్రేమలత, తెడ్ల పల్లవి,తెల్లాకుల శ్రీదేవి, గుండె సుధామాధురి, లయన్స్ ప్రముఖులు పెండెం చంద్రశేఖర్, నూకల వెంకటరెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు మహేశ్వరం రవిచంద్ర,నాగవెల్లి దశరథ, బైరు విజయకృష్ణ,దేవిక తదితరులు పాల్గొన్నారు.



జమాతే ఇస్లామే హింద్ ఆధ్వర్యంలో

# రంజాన్ కిట్ల పంపిణీ..

బూర్గంపహాడ్ ఏప్రిల్ 07 (జనంసాక్షి) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక పట్టణంలోని సాజిదా మజీద్ లో జమాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా ఈద్ కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జమాతే ఇస్లామిక్ హింద్ వక్తలు మాట్లాడుతూ ఇస్లాం ఐదు మూలస్తంభాలలో నాలగవది జకాత్ అనగా "శుద్ధి", తన ఆదాయాన్ని శుద్ధి చేసుకోవడం, తన ఆదాయంలో కొంత భాగాన్ని అవసరమున్నవారికి పంచి లేదా సహాయం చేసి తన సంపదను ధార్మికం చేసుకోవడమని అన్నారు. ప్రతి ముస్లిం తన సాంవత్సరిక ఆదాయం, ధనములో 2.5 శాతం అల్లాహ్ మార్గంలో అవసరమున్న వారికి లేదా పేదవారికి సహాయం చేయాలని, ఈధార్మిక విధానాన్ని జకాత్ అంటారని, ఈ జకాత్ ను రంజాన్ మాసంలో లెక్కగట్టి చెల్లిస్తారని వివరించారు. తనకున్న దానిలో కొంత మొత్తాన్ని జకాత్ రూపంలో ఐటీసీ ముస్లిం ఎంప్లాయిస్ సోదరులు మరి కొంతమంది ముస్లిం సోదరులు కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టి, నిరుపేదలు కూడా పండగ ఘనంగా జరుపుకోవాలని పంపిణీ చేయడం గొప్ప విషయమని వక్తులు కొనియాడారు. జమాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేపట్టటం అభినందనీయమని, గతంలో కూడా వీరి సేవలు అభినందనీయమన్నారు. ఇలాగే ప్రతి ఒక్కరూ పేద ప్రజల సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగవస్వాములైన ప్రతి ఒక్కరి కుటుంబం ఆయురారోగ్యాలతో వచ్చే సంవత్సరం ఈ సంవత్సరం కంటే ఎక్కువమందికి పంపిణీ చేసేలా వారి వారి ఆదాయం వనరులు పెరగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ హిందూ సారపాక పట్టణ కమిటీ అధ్యక్షులు ఇషాక్, ప్రధాన కార్యదర్శి జహీర్ పాషా, సభ్యులు షేక్ అబ్దుల్ సలీం, భాషరత్, నాగూర్ వలి సైదుద్దీన్, సిలార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బి జే యాదవ్ జయంతి సందర్భంగా జెర్సీల పంపిణీ..



చింతపల్లి ఏప్రిల్ 07 (జనం సాక్షి)

చింతపల్లి మండల కేంద్రంలో ఎంసిసి క్రికెట్ యూత్ కు ఏప్రిల్ 10'వ తేదీనా క్రీ.శే. బి జే యాదవ్ జయంతి సందర్భంగా ఫ్యామిలీ సహకారంతో ఎంసిసి క్రికెట్ యూత్ కు 65 మంది సభ్యులకు జెర్సీ లను స్పాన్సర్ చేశారు..అలాగే ఏప్రిల్ 10'వ తేదీన ఎంసిసి క్రికెట్ యూత్ ముక్కోణపు ఫ్రెండ్లీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు మ్యాచ్ అనంతరం ఎంసిసి క్రికెట్ గ్రౌండ్లో బి జే యాదవ్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు కావున చింతపల్లి గ్రామ ప్రజలందరూ ఇదే ఆహ్వానంగా భావించి ప్రతి ఒక్కరూ తప్పక రావాల్సిందిగా కోరుతున్నారు..

## క్రోధి నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ

మేళ్లచెరువు (జనం సాక్షి న్యూస్)

ఈరోజు మన మేళ్లచెరువు వెంకటేశ్వర కస్తూరి ఫంక్షన్ హాల్ నందు సూర్యాపేట జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం వారి శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ధూప దీప నైవేద్య సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ సారధ్యంలో జిల్లా అధ్యక్షులు అన్నంభోట్ల ఫణి కుమార్ శర్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది విశిష్ట అతిథిగా పంచాంగ కర్త శ్రీ బుట్టే వీరభద్ర దైవజ్ఞ విచ్చేసి పంచాంగ ఆవిష్కరణ చేయడం జరిగింది కార్యక్రమంలో శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ శివ విష్ణువర్ధన్ శర్మ ధనుంజయ శర్మ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు రాయప్రోలు శ్రీరామయ్య శర్మ ప్రధాన కార్యదర్శి మంత్రమూర్తి ప్రసాద్ శర్మ ఉపాధ్యక్షులు ఇటువంటి శ్రీనివాస్ శర్మ కార్యదర్శులు సహాయ కార్యదర్శులు ధూప దీప నైవేద్య అర్చకులు విశేషంగా విచ్చేసి కార్యక్రమమును దిగ్విజయం చేయడం జరిగింది.. సంఘంలో ఉన్నటువంటి సభ్యులందరూ కూడా సంఘ ప్రతిష్టతకు పాటుపడాలని అందరూ ఐకమత్యంతో ఉంటూ దేవాలయాలను ధూపదీప నైవేద్యాలతో నడిపించాలని అధ్యక్షుడు తెలియజేశారు.

